PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవస్ఫూర్తి : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 76 సంచిక :27 8.7.2005 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

## డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# నీరో చక్రవర్తిని తలపింప చేస్తున్న రాజశేఖరరెడ్డి!

ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు విదేశీ పర్యటనకు వెళ్లారు. ఇజ్రాయిల్ దేశంలో తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించే అధునాతన వ్యవసాయ పద్ధతులు చూసి, ఈజిప్ట్‌లో కూడా ఆ మోస్తరు విషయాలనే పరిశీలన చేసి, దుబాయి నగరంలో తన స్వంత పనులు చక్కబెట్టుకుని, విశ్రాంతి తీసుకుని తీరికగా 14వతేది రాష్ట్రానికి తిరిగి రాబోతున్నారు. ముఖ్యమంత్రులు విదేశీ పర్యటనలు చేయడం కొత్తకాదు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టమని ఎన్ఆర్ఐలను కోరుతూ అమెరికాకు; కొత్త టెక్నాలజీల కోసమని జపాన్, ఇజ్రాయిల్ వంటి దేశాలకు వెళ్లి రావడం ఇటీవల కాలంలో మన ముఖ్యమంత్రులకు ఫ్యాషన్‌గా మారింది. కాంగ్రెస్‌వాదులకే కాదు; సిపిఎంకు చెందిన జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్యలు కూడా పలుమార్లు విదేశీ పర్యటనలు చేశారు. నరేంద్రమోడి అయితే హిందూమత ప్రచారం కోసం కూడా విమానమెక్కిన సందర్భాలున్నాయి. మన చంద్రబాబు సంగతి చెప్పనే పని లేదు. ఎక్కే విమానం, దిగే విమానంగా నడిచింది ఆయన పరిపాలన సమస్తం. వీరందరితో పోల్చి చూసినప్పుడు రాజశేఖరరెడ్డి గారి విదేశీ పర్యటనను ఎవరూ తప్పు పట్టలేరు.

కానీ ఆయన వెళ్లిన సమయం ఎటువంటిది అనే దానిపైనే ఇటు ప్రజల్లో, అటు రాజకీయ వర్గాలలో విస్తృత చర్చ జరుగుతున్నది; విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన విదేశీ పర్యటనకు వెళ్లిన సమయం నిజంగా చాలా సంక్లిష్టమైనది. ఆర్టీసి కార్మికుల సమ్మె వుధృత స్థాయిలో నడుస్తుండింది. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క బస్సు కూడా లేక జనం అల్లాడిపోయే పరిస్థితి. విద్యార్థులు, చిల్లర వ్యాపారులు, ఆస్పత్రులకు వచ్చే రోగులు, చిరుద్యోగులు బస్‌లు లేకుంటే పడే బాధ అనుభవిస్తే తప్ప తెలియదు. వారి జీవన చక్రం ఆగిపోయినట్లుగా వుంటుంది పరిస్థితి. కార్మికులతో చర్చలు జరపడానికి ముగ్గురు మంత్రులతో ఒక సబ్ కమిటీ వేస్తే, అందులో కీలక రవాణా శాఖ చూసే సంతోష్‌రెడ్డి రాజకీయ సుడి గుండంలో చిక్కుకపోయాడు. చర్చల మధ్యలో, ఆయన్ను రాజీనామా చేయమని కెసిఆర్ ఆదేశించారు. దానిపై ఆయన తిరుగుబాటు ప్రకటించాడు. తన స్వంత పదవి, పార్టీ గొడవలలో మునిగి తేలుతున్న సంతోష్‌రెడ్డి కార్మికులతో చర్చలు గాలికి వదిలి, ఢిల్లీ పర్యటనకు వెళ్లిపోయారు. తతిమా ఇద్దరు మంత్రులకు ఆర్టీసి సమస్యలపై అవగాహన లేదు. ఏ నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ లేదు.




మరొక ప్రక్క జూనియర్ డాక్టర్ల సమస్య అట్లనే వుంది. హైకోర్టు ఆదేశంతో వారు సమ్మె విరమించినా, వారిలో ఆందోళన తగ్గలేదు. మరొకసారి సమ్మెకు పూనుకోవాలన్న ఆలోచన వారిలో చెలరేగుతున్నది. జూనియర్ డాక్టర్ల సమ్మె అంటే పేద రోగులు పడే బాధలు అన్నీ, ఇన్నీ కావు. వారి ప్రాణాలు ప్రమాదంలో పడుతాయి. ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లే స్తోమత లేని వారికి ప్రభుత్వ ఆస్పత్రులు తలుపులు మూసి వేస్తే మిగిలే దారి ఏమిటి? శ్మశానం వెళ్లే త్రోవ ఏదో చూసుకోవడమే కదా? మనది సంక్షేమ ప్రభుత్వం.

సింగరేణి కార్మికులు సమ్మె ఆలోచన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ రంగంలో వుండి, లాభాలార్జిస్తున్న భారీ పరిశ్రమ ఇది. సింగరేణి బొగ్గు రాష్ట్రంలో విద్యుత్, పారిశ్రామిక రంగాలకు ప్రాణవాయువు వంటిది. మన థర్మల్ కేంద్రాలన్నీ సింగరేణి బొగ్గుతోనే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. వాటికి బొగ్గు సరఫరా నిల్చిపోతే రాష్ట్రం అంధకార బంధురమౌతుంది. పైపెచ్చు రాష్ట్రంలో ఎక్కడా జలవిద్యుత్ ఉత్పత్తి జరగడంలేదు. శ్రీశైలం,నాగార్జునసాగర్, మాచ్‌ఖండ్, సీలేరు వంటి జలాశయాలన్నీ ఎండిపోయి వున్నాయి. మొత్తం థర్మల్ విద్యుత్ పైనే ఆధారపడి వున్నాం మనమిప్పుడు.

> పాలనా, రాజకీయ పర సంక్షోభాలలో విదేశీ యాత్ర అవసరమా?

పే రివిజన్ కమిషన్ రిపోర్టు మీద ప్రభుత్వ ఉద్యోగులలో అలజడి రేగుతున్నది. తమ కోరికలు తీర్చకుంటే 15వతేది నుంచి ఆందోళన చేపడతామని రెవెన్యూ ఉద్యోగులు హెచ్చరించారు. రేషన్‌కార్డుల పంపకం, ఇరిగేషన్ ప్రాజెక్టులకు భూసేకరణ వంటి పనులన్నీ ఆపేస్తామని; జులై నెలాఖరుకు లక్షన్నర ఎకరాల మిగులు

తరువాయి 12వ పేజీలో



## బెస్ట్ ఆఫ్ లక్

సంచలన వార్తలకు మారు పేరుగా నిలిచిన

శ్రీ డోలేంద్ర ప్రసాద్ గారి ఆధ్వర్యంలో

మరో వార్తా కాంతిపుంజం

'తేజ' న్యూస్ వీక్లీ వెలువడుతున్న శుభ సందర్భంగా

వారికి మా శుభాకాంక్షలు తెలుపుతూ...

తేజ న్యూస్ వీక్లీ



**ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి**

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛేర్మన్

బుచ్చిరెడ్డిపాలెం

## Admissions - 2005

**Admissions in very old, reputed, campus interviews conducted colleges in Chennai City, Tamilnadu, A.P., Karnataka & Pondichery for the following courses**

# MBBS

**BDS** { B.Pharmacy, B.Physiotherapy

**B.Tech** { Bio - Tech, Bio - Medical, Bio - Informatics

Please Contact :
D.S.Reddy B.E.,
Mobile : 94408 57099, 98664 34499

SREE EDUCATIONAL COUNSELLING SERVICES
(Reg. by Govt. of A.P.)
Regd. No. 63/2001
V.R.C.Center, Nellore. Ph: 2302655

# సణుగుడు

* బాబాయిపై అబ్బాయి ఆరోపణల దాడి

## డోలేంద్ర

కాలం కలిసి రాకుంటే కర్రే పామై కరుస్తుందట. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డికి తన అన్న కొడుకు రూపంలో వచ్చి పడింది ఆ కర్ర. ఆనం భక్తవత్సలరెడ్డి కుమారుడు ఆనం వెంకట రమణారెడ్డి ఇటీవల తెలుగు తీర్థం సేవించిన సంగతి తెలిసిందే. నిజానికి రమణారెడ్డికి రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదు. హైదరాబాదులో ఏదో వ్యాపారాలు చేసుకుంటూ గుట్టుగా కాలం గడుపుతుండినాడు. భక్తవత్సలరెడ్డి గారి రాజకీయాలలో కూడా ఆయన కుటుంబీకులు ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. వారు ప్రాయానికి వచ్చేటప్పటికి ఆయన స్వచ్ఛంద రాజకీయ సన్యాసం తీసుకోవడం అందుకొక కారణం కావచ్చు. ఆ పిల్లవాడు ఒక్కసారిగా హైదరాబాద్ నుంచి నెల్లూరుకు దిగి రావడమే ఒక విచిత్రం; వచ్చినవాడు వూరకుండకుండా తన బాబాయిల మీద ధర్మ యుద్ధం, అదీ వుదృత స్థాయిలో ప్రారంభించడం మరీ విశేషం. ఆనం కుటుంబంలో ఇట్లా అంతఃపుర తిరుగుబాటు కొత్తేమీ కాదు. ఆనం వెంకటరెడ్డి, ఆనం సంజీవరెడ్డిల మధ్య చాలాకాలం ఇంటి పోరు కొనసాగింది. ఈ ఇంటి మీద కాకి ఆ ఇంటి మీద వాలకూడదు అన్నంత భీకర శత్రుత్వం నడిచింది. అయితే అప్పటి రోజులు వేరు; ఇప్పటి పరిస్థితులు వేరు. గత ఇరవయ్యేళ్లుగా వివేకా, రామనారాయణరెడ్డిల హవా జోరుగా వీస్తున్నది. ఆ కుటుంబానికే పరిమితమైన ఆ పెత్తనాన్ని నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారు మొత్తం కాంగ్రెస్ పార్టీకే వర్తింపచేశారు. ఉపకారానికి ప్రతిగా అపకారం చేయడంలో తాము పిహెచ్‌డి పట్టా పొందామని సగర్వంగా చాటుకున్నారు వారు - అది వేరే విషయం.

మేలుకు కృతజ్ఞతగా కీడు చేసే ఈ ధోరణే రమణారెడ్డిని రంగంలోకి దింపినట్లుంది. భక్తవత్సలరెడ్డి గారిని పేకాటలో జోకర్ వలె వాడడం ఆనం కుటుంబానికి మొదటి నుంచీ అలవాటు. ఇందుకూరుపేట సమితి, కోఆపరేటివ్ బ్యాంక్ స్థాయి దాటి ఎప్పుడూ ఎదగలేక పోయాడు. అందుకు కారణం ఆయన దురదృష్టం కూడా అని చెప్పడం నిజం. ఎమ్మెల్యేగా, ఎమ్పీగా పోటీ చేసినప్పుడల్లా ఓటమి వరించింది ఆయన్ను. వివేకా పెత్తనానికి వచ్చిన తర్వాత భక్తవత్సలరెడ్డి ప్రాధాన్యత బాగా తగ్గింది. ఒక్క విఆర్ కాలేజి అధ్యక్ష పదవితో సరి పెట్టుకోవలసి వచ్చింది. అయితే, ఎందువల్లనో వివేకా దీనిమీద మోజు పడ్డాడు. ఆ ప్రక్క క్షణమే భక్తవత్సలరెడ్డికి ముప్పు వచ్చింది. ఆయన కొంచెం మొండికేసే సరికి, అన్న అని కూడా చూడకుండా, కోర్టుకు ఎక్కి, ఆయన్ను బలవంతంగా దించివేశాడు. ఆ పరిణామాల పట్ల ఆయన మనసులో ఏమి భావించారో తెలియదు కానీ; బయటకు మాత్రం పెదవి విప్పలేదు. తనకేమీ బాధ లేనట్లుగానే ఇన్నేళ్లూ కాలం గడిపేశాడు. అప్పటి నుంచి ఆయన ఆనం కుటుంబ రాజకీయాలలో బాగా వెనుకపడి పోయాడు. ఇంటిపట్టునే వుంటున్నాడు.

తాను పూర్తిగా పైదొలగి, తమకు మార్గం సుగమం చేసినందుకైనా వివేకానందరెడ్డి, భక్తవత్సలరెడ్డి పెద్దరికం కాపాడి వుంటే బాగుండేది. కానీ, ఇటీవల జరిగిన రెండు సంఘటనలు ఆయన్ను తీవ్రంగా అవమానానికి గురి చేశాయట. ఆ రెండూ ఆయన స్వంత గ్రామానికి సంబంధించినవి. తమ ఊళ్లోనే తమను చీపురు పుల్లల క్రింద తీసి పారేయడం పట్ల ఆవేదన, ఆగ్రహంతోనే భక్తవత్సలరెడ్డి కుమారుడు రాజకీయ రంగ ప్రవేశం చేశాడు.

రమణారెడ్డి తెలుగుదేశంలో చేరినప్పుడు వివేకా దానికి పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదు. పిల్లవాడు ఎగిరి పడుతున్నాడులే, నాలుగు రోజులు పోతే సర్దుకుంటాడు అని వూరకుండి పోయాడు. పైగా ఇటువంటి ఉడుత ఊపులు తననేమీ చేయవు అన్న ధీమా కూడా బాగా ఏర్పడింది ఆయనలో. ఆ ఆత్మవిశ్వాసం మీద కోలుకోలేని దెబ్బ కొట్టాడు రమణారెడ్డి. ఇంతకాలం వివేకానందరెడ్డి మీద ఎటువంటి అవినీతి ఆరోపణలు లేవు. రాజకీయ పరమైన విమర్శలు తప్ప, ఎవరూ ఆయన జీవన శైలిని ప్రశ్నించలేదు. కానీ రమణారెడ్డి తొలి పత్రికా విలేకరుల సమావేశమే ఆ దారి మళ్లింది. మా బాబాయి కలెక్షన్ కింగ్ అని పేరు పెట్టాడతను. రాజశేఖరరెడ్డి నగరబాటకు వస్తున్నాడని చెప్పి నగరంలో వ్యాపారుల దగ్గర డబ్బు దండుకున్నాడు. ఇప్పటికి మూడు సార్లు జరిగింది; ఆ నగరబాట ఏదో త్వరగా జరిగిపోతే బాగుండునని వ్యాపారులు వెయ్యి దేముళ్లకు మొక్కుకుంటున్నారు. మా బాబాయి ఎమ్మెల్యే అయిన తర్వాత ఆరు కార్లు మార్చాడు. ఆయన ఆస్తి ఎంతో నాకు తెలుసు; ఆయనకున్న పొలాలలో ఎకరాకు యాభై పుట్లు పండినా ఆ లైఫ్‌స్టైల్‌కు సరిపడా రాబడి చాలదు. మరి ఈ డబ్బంతా ఎక్కడ నుంచి వస్తున్నది అని ప్రశ్నించాడా పిల్లవాడు. అంతటితో కూడా ఆగలేదు. వివేకా పేరు చెప్పి ఆయన అనుచరులు కూడా జనం మీద పడి దండుకుంటున్నారని వారిలో ఒక వ్యక్తిని స్టోన్‌హౌస్‌పేటలో వసూల్‌రాజా అని పిలుస్తున్నారని కూడా నింద వేశాడు.

తరువాయి 7వ పేజీలో



బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు వెంకయ్య నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాచలం స్వర్ణభారతి ట్రస్ట్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు.




శుభాకాంక్షలు!

తెలుగు వార్తా పత్రిక పరిధుల్ని
ఛేదిస్తూ
మా డోలేంద్ర
సారథ్య-సంపాదకీయంతో,
'జమీన్‌రైతు' సమర్పణలో
నేడు వెలువడుతున్న
వార్తా కాంతిపుంజం

తేజ
న్యూస్ వీక్లీ

తెలుగు పాఠకలోకాన
వెలుగులు విరజిమ్ముతుందని ఆశిస్తూ ...



డా॥ జగదీష్
తమాష్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్
చిల్డ్రన్స్ పార్క్, నెల్లూరు.



తేజోమయ కాంతులు విరజిల్లాలి



దేశ భాషలందు తెలుగు లెస్స
కాని తెలుగు భాషలో
అచ్చ తెలుగు సంపూర్ణ
రాజకీయ వారపత్రిక లేకపోవడం
తెలుగు వారందరికీ తీరని లోటు.
ఈ లోటు తీర్చను
నెల్లూరు డోలేంద్ర ప్రసాద్
నేతృత్వంలో ముస్తాబవుతున్న
'తేజ' వారపత్రిక
ప్రతి తెలుగువాకిట
తేజోమయ కాంతులు
విరజిమ్ముతుందని
నిండు మనస్సుతో విశ్వసిస్తూ...

శుభాకాంక్షలతో...

తేజ
న్యూస్ వీక్లీ

బొల్లినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
నెల్లూరు. ఫోన్స్: 0861 - 2312777, 2315835, 36, 37
సెల్ : 94402 79916, 94406 43962, 94402 76962

## సణుగుడు

2వ పేజీ కొరవ

వివేకానందరెడ్డి మీద ఇంత పెద్ద ఆరోపణలు చేసిన వాడు ఇంతవరకు లేరు. ఎవరైనా రాజకీయవాదుల నుంచి ఇవి వచ్చి వుంటే పెద్ద లెక్కలోకి వచ్చేది కాదు. కానీ ఆయన స్వంత కుటుంబ సభ్యుడి నుంచే అంత పెద్ద మాటలు వినపడ్డాయి కాబట్టి, సమాధానం చెప్పలేక, చెప్పకుండా వుండలేక ఇబ్బంది పడుతున్నాడు - నెల్లూరు ఎమ్మెల్యే. మా కుటుంబంలో తగువులు పెట్టాలని చూస్తున్నారు, అది సాధ్యం కాదు అనే ఒక్కమాటతో ఈ సమస్యను పరిష్కరించుకో జూస్తున్నారాయన. అయితే ఎవరో వచ్చి ఆ కుటుంబంలో తగువులు పెడుతున్నారు అన్నది అబద్ధం. అది వారి స్వయంకృతాపరాధం.

వివేకానందరెడ్డి ఎదురులేని పాలనకు ఈ పిల్లవాడి విమర్శలు ఆటంకం కల్గించలేక పోవచ్చు కానీ, ఇకనైనా తన అనుచరుల దండకాలు, తన అహంకారం తగ్గించుకోకపోతే ముందు ముందు చాలా ఇబ్బందులు తప్పవు.

## నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ కొరవ

గూడూరులో కబ్జా అయి వున్నాయి. వీటికి నాగులు విముక్తి కలిగిస్తే ఆయన పదవికి సార్థకత చేకూరినట్లే!


స్వాగత అభినందన సుమాంజలులు



జమీన్‌రైతు అంటేనే సంచలనాలకు మారు పేరు. ఆ పత్రిక యాజమాన్య ఆధ్వర్యంలో వెలువడుతున్న 'తేజ' న్యూస్ వీక్లీ మరెన్నో సంచలనాలకు మారుపేరు కావాలని, దినదిన ప్రవర్ధమానం చెందాలని కోరుకుంటూ

తేజ న్యూస్ వీక్లీ

అరుణ గ్రాఫిక్స్
రాయాజివీధి - నెల్లూరు. © 2325526, 2340587


## బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

30 ఏళ్ళు పైబడిన బ్రాహ్మణులకు ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం 17తేది విజయవాడ హనుమాన్ పేటలోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు.

## మరణం

నెల్లూరులో 'పొద్దు' దినపత్రిక విలేకరిగా పనిచేసే బి.సుబ్రహ్మణ్యం తల్లి సుందరమ్మ (62), 3తేది మరణించారు. ఆమెకు సుబ్రహ్మణ్యం ఒక్కడే కుమారుడు. వారి కుటుంబానికి మా సానుభూతి.

## సిగ్నల్

5వ పేజీ కొరవ

కం కల్గిస్తున్నా, నివాసిత ప్రాంతాల్లో బార్లు పెడుతున్నా, టాయిలెట్స్ వసతి లేకున్నా లైసెన్సులు ఇవ్వకూడదు. ఒక్కొక్క షాపు నుంచి ఐదువేల రూపాయలు లంచం తీసుకొని పురపాలక సంఘం అధికార్లు ఎడాపెడా అనుమతులు మంజూరు చేయడం మరో విశేషం.

## కార్డులు

4వ పేజీ కొరవ

శాఖను పేర్కొనవచ్చు. బ్రాందీషాపులు, బెల్ట్‌షాపులు, బార్ల వద్ద నెలసరి మామూళ్లు తీసుకొని వీటిని 24 గంటలపాటు తెరచి వుంచేలా చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులకు ఎక్సైజ్ సిబ్బంది అనుకూలంగా వ్యవహరించి ఇళ్లు, గుడులు, బడుల మధ్య కూడా బ్రాందీషాపులు ప్రారంభించేందుకు అనుమతిచ్చి వారి ప్రాపకం సంపాదించారు. వారి ఆర్థిక వున్నతికి ఇతోధికంగా తోడ్పడ్డారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఎమ్మెల్యేల దృష్టికి తీసుకవెళ్లడంతో వారు ఎక్సైజ్ ఎస్పీ నాగేశ్వరరావుపై వత్తిడి చేశారు. అటువంటి వత్తిడులకు ఒప్పుకుంటే మహిళలు తిరగబడడం చూసి నెల్లూరు, నాయుడుపేటల్లో ఎమ్మెల్యేలు చేసిన సిఫార్సులను ఎస్పీ తీసి పక్కన పెట్టారు. దీంతో ఆగ్రహించిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఎక్సైజ్ కమిషనర్‌కు ఎక్సైజ్ ఎస్పీపై ఫిర్యాదు చేశారు. రెండేళ్లలో బాగా గడించిన ఆయన బదలీకి సంసిద్ధమై పోయినట్లు తెలిసింది. ఈనెల 25తేది నుంచి ఈ బదలీల కార్యక్రమం మొదలవుతుంది. గలగల కాసులు రాలే నెల్లూరు ఎక్సైజ్ సిఐ పోస్టు కోసం ఒంగోలు సిఐ ఒకరు ఆర్థిక మంత్రి రోశయ్య చేత సిఫార్సు చేయించుకొన్నారు.




## రిజర్వేషన్

4వ పేజీ కొరవ

యమై కూడా విచారణలో తేలింది. దీంతో తనపై చర్యలు తప్పవని ఆర్మ్‌డ్ ఆర్ఐ భావించి దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లినట్లు తెలిసింది. జిల్లా పోలీస్ కార్యాలయంలోనే ఇంత చండాలం నిక్షిప్తమై వుండడం దారుణం. ఇప్పటికైనా దీని ప్రక్షాళన జరిగితీరాలి.



శ్రీ దామవరపు అశోక్‌కుమార్‌రెడ్డి

| జననం | మరణం |
|---|---|
| 14.05.1947 | 28.06.2005 |

## ఉత్తరక్రియలు...

ఆప్యాయత, అనురాగం మూర్తీభవించిన మా యింటి వెలుగు

**శ్రీ దామవరపు అశోక్ కుమార్‌రెడ్డి గారు**

28.06.2005తేది మంగళవారం పరమపదించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

### ఉత్తరక్రియలు

తేది 13.07.2005 బుధవారం రాత్రి నిలుపు (శిలాప్రతిష్ట)

తేది 14.07.2005 గురువారం ఉదయం 10.00 గం॥లకు ఎత్తురేవు

నెల్లూరు సరస్వతినగర్, గ్రీన్‌మెడోస్ అపార్ట్‌మెంట్ (కీ॥శే॥ శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి ఇంటి ఎదురుగా) లోని మా గృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

| | |
|---|---|
| భార్య : | దామవరపు గిరిజ |
| కుమారుడు : | దామవరపు శ్రీపవన్‌కుమార్‌రెడ్డి |
| కుమార్తె : | సిద్దారెడ్డి సహన |
| అల్లుడు : | సిద్దారెడ్డి సునీల్‌కుమార్‌రెడ్డి |
| మనుమరాలు : | సిద్దారెడ్డి శ్రేయ |

# వాయువ్యంలో మాన్ హోల్స్ వద్దు

వి.శ్రీదేవి  శ్రీకాళహస్తి

* తూర్పువైపు వీధి, ఉత్తరం వైపు మాన్ హోల్స్ వచ్చాయి. వాటిపైన నడవ వచ్చా?

వాయువ్యంలో 'మాన్‌హోల్స్' లేక పోతే శుభ్రంగా నడవవచ్చు.


**వాస్తు సందేహాలు - సమాధానాలు**

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 2338159

4వ వీధి, గాయత్రినగర్,
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4


కె.శ్రావణ్‌కుమార్  గూడూరు

* తూర్పువీధి ఇంటికి దక్షిణం, పశ్చిమం వీధి పోటుంది.

దయచేసి ఆ యింటిని కొనడం మానివేయండి. స్థలమూ కొనరాదు.

జె.సత్యనారాయణ  సికింద్రాబాద్

* అడవి వృక్షాలు వద్దన్నారు కదా? వేప, కానుగ నైరుతి పశ్చిమాల్లో ఉన్నాయి. తీసేయమంటారా?

అడవి వృక్షాల్లో ఔషధ పూజిత వృక్షాలైన పై రెండింటికీ శాస్త్రాలో సడలింపు ఉంది. అందునా పశ్చిమంలో కదా ఉండనివ్వండి.

ఎన్.సీతారామయ్య  చెన్నై

* హద్దుల్లో నిర్మాణాలు, చాలా అనుమానాలున్నాయి. దయచేసి సమాధానం ఇవ్వండి.

హద్దు నిర్మాణాలకు పశ్చిమ, దక్షిణాలలో మినహాయింపులున్నా - హద్దు నిర్మాణాలు నాకు తెలిసి సత్ఫలితాల నివ్వవు.

యు.కరుణ  నాయుడుపేట

* రుద్రాక్ష అంతశక్తివంతమైనదా?

భక్తి, నమ్మకం వున్న చోట 'దాక్షాయణి' మెడల్లోంచి రాలిన రుద్రాక్షలా రాక్షస గణాన్ని వెన్నాడి నాశనం చేస్తుంది రుద్రాక్ష!

ఆర్.మహేష్  కావలి

* గ్రహాలకు, మానవ జీవితానికి సంబంధం లేదంటాను?

నిజమేనా? అయితే పౌర్ణమిన సముద్రం పొంగులెందుకు?! ఆ రోజు 'పిచ్చివాళ్లు' ప్రవర్తన, విపరీతం! అదెందుకు?

## గుటకాయ స్వాహా

5వ పేజీ కొరవ

యమై పన్ను చెల్లించే వారు పలుమార్లు పురపాలక సంఘం అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోగా సర్దుక పొమ్మని సలహా యిస్తున్నారు. కావలిలో 1800 కొళాయిలు అధికారికంగా వుండగా అక్రమ కొళాయిలు 1600 వరకు వున్నాయని పురపాలక సంఘం అధికార్లే చెబుతున్నారు. కాని అనధికారికంగా వున్నవాటి సంఖ్య ఇంకా ఎక్కువేననాలి. పురపాలక సంఘంలో నిధులు లేక ఇబ్బంది పడుతున్నా, జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో వున్నా, ఆదాయ వనరులు పెంచుకునే దిశగా మాత్రం అధికార్లు ప్రయత్నించడం లేదు. ఆ ప్రయత్నం చేస్తే వ్యక్తిగత వనరులు తగ్గిపోతాయన్న దురాశతో సిబ్బంది చర్యలు చేపట్టడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పాలకవర్గం వున్నప్పుడు అక్రమ కొళాయిలపై చర్యలు తీసుకోవడానికి కొంత ఇబ్బంది కల్గవచ్చు కానీ, ప్రత్యేకాధికారి పాలనలో చర్యలు తీసుకోవడానికి ఎలాంటి ఆటంకాలు లేకపోయినా ఈ నిర్లక్ష్యానికి కారణం అవినీతేననాలి. ప్రస్తుతం కావలి పట్టణంలో వున్న 1600 అక్రమ కొళాయిలను క్రమబద్ధీకరిస్తే 50 లక్షల రూపాయలు పైబడి ఆదాయం వచ్చే అవకాశం వుంది. అయినా మునిసిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు.



నెల్లూరు కొండాయపాలెంలో రోడ్డు పనిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు వివేకానందరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భానుశ్రీ, ఎలీషా.

## సోకెప్పుడు

5వ పేజీ కొరవ

ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతామన్నారు. జులై 3తేది రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు సీతాపతిరావు ఆనకట్టను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఇవేకాకుండా గతంలో సిఇ, ఎస్ఇ స్థాయి ఇరిగేషన్ అధికారులు పెక్కు సర్వేలు నిర్వహించినా స్పష్టమైన ప్రయోజనం చేకూరలేదు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి బ్యారేజి నిర్మాణానికి నిర్దిష్టమైన ప్రకటన చేసి తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాయలోడా?

5వ పేజీ కొరవ

వులు స్థాయి దాటి వ్యవహారాలు జరుగుతున్నాయి. చదువుల మాటున సాగుతున్న ఈ ప్రేమకథల గూర్చి పెద్దలు తెలుసుకొనే సరికే అంతా అయిపోతూంది. ఇటీవల ప్రసవించిన బిడ్డ సాక్షిగా ఓ యువ ప్రేమ జంటకు పెద్దలు, పోలీసులు కలిసి స్టేషన్‌లో పెళ్లి చేశారు. మరో యువతి తాను ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకోను ఒప్పుకోక పోవడంతో ఆత్మహత్య చేసుకొంది. ఇంకో యువతి ప్రేమ వ్యవహారం మూలంగా గర్భవతి కాగా సంపన్నులైన ఆ యువకుడి తల్లితండ్రులు డబ్బుతో ఈ వ్యవహారాన్ని తొక్కి పెట్టేశారు. కలువాయి గిద్దంగివీధి ప్రేమపక్షుల స్థావరంగా విరాజిల్లుతోంది. సందట్లో సడేమియాగా కాలేజీలకు వెళ్లే అమ్మాయిలను వెంటబడి వేధించేవారు ఎక్కువయ్యారు. పోలీసులు ఎందువల్లో ఈ వ్యవహారాల్లో జోక్యం చేసుకోను ఆసక్తి కనపర్చడం లేదు.




We design Your smile

రాయలసీమలో ప్రముఖ

ఆర్థోడాంటిక్ (ఎత్తు పళ్ళు, వంకర పళ్ళు)

సరిచేయు దంత వైద్యశాల

**శ్రీ కామాక్షిసాయి దంత వైద్యశాల**

6-2-93, T.T.D. బాలమందిరం ఎదురుగా,

**Old Maternity Hospital Road, Tirupathi. Ph: 2227875, 5542642**

**ప్రత్యేకతలు :**

1. ఎత్తు పళ్ళు వంకరపళ్ళు Fixed Clips ద్వారా సరిచేయుట. 2. పుచ్చిన, విరిగిన పళ్ళు తీయనవసరం లేకుండా రూట్ కెనాల్ చికిత్స, 3. చిగుళ్ళ వ్యాధులకి Ultrasonic స్కేలింగ్ 4. మాగ్నటిక్ కట్టుడు పళ్ళు 5. Porcelain (Enamel, Ceramic) పళ్ళు తొడగబడును. 6. విరిగిన దవడలకి మరియు ఎత్తు పళ్లకి సర్జరీ చేయబడును. 7. Disposable Materials ఆటో క్లేవ్, హాట్ ఎయిర్ ఓవెన్ తదితర స్టెరిలైజేషన్ పద్ధతులలో నూటిని నూరుపాళ్ళు అంటు వ్యాధులు నుండి రక్షణ. 8. అన్ని దంత సమస్యలకు అత్యంత ఆధునిక చికిత్స చేయబడును.



ఈమని వనజ కృష్ణ కుమారి, B.D.S.,
Hon. Consultant., T.T.D



Prof. శింగరాజు గౌరీశంకర్
M.D.S., (Ortho)
Hon. Consultant., T.T.D

*with best compliments*

**Father : S.Kameswara Rao**, MIE., FIV., C.Eng(I), M.A., B.L.,
Executive Engineer (Retd.), Approved Valuer
Chartered Engineer (India)
20-1-414, Lalathota, Mulapet, Nellore - 524 003
**Mother : S. Nagara Kumari**
Cell No: 94402 77836

**Brothers**

**S.Venu Madhav**, M.Tech
UCAL Fuels, Chennai
**Hemamalini**, M.A.,

**S.Krishna Mohan**, B.Tech
Satyam , G.E., Hyderabad
**Sravanthi**, M.Sc.,

**Kamakshi Koushal, Pranav, Brahma, Kotesh, Balakrishna**

*A Complete Family Dental Clinic*

సినిమా

# నా సంపాదన నాదే

దర్శకుడు కృష్ణవంశీ, గ్లామర్ హీరోయిన్ రమ్యకృష్ణ భార్యా, భర్తలన్న సంగతి పాఠకులకు విదితమే. కృష్ణవంశీ ఏమి

## భర్తతో 'రమ్య' వాదం

చేసినా సంచలనమే. బంజారా హిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో భారీ ఎత్తున ప్రొడక్షన్ ఆఫీసు ప్రారంభించాడు. అయితే శ్రీ ఆంజనేయం, చక్రం చిత్రాలు ఫ్లాప్ కావడంతో చిక్కుల్లోపడ్డాడు. అతడితో కమిట్ అయిన సినిమాలు వెనక్కి వెళ్లి పోయాయి. ఆ జాబితాలో చిరంజీవి సినిమా కూడా వుంది. దర్శకునిగానే గాక ఆయన సెమీ ప్రొడ్యూసర్‌గా వున్న సినిమాలు ఫ్లాప్ కావడంతో ఇప్పుడు అప్పు తీర్చమంటూ ఫైనాన్షియర్లు ఇబ్బంది పెడుతున్నారు. అయితే అతడి అప్పులు, లావాదేవీలలో రమ్యకృష్ణ జోక్యం చేసుకోవడం లేదు. డబ్బు అడ్జెస్ట్‌కు సహకరించడం లేదు. నటిగా దశాబ్ద కాలంగా రమ్యకృష్ణ తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మళయాళ భాషల్లో

తరువ 11వ పేజీలో

# తెరపై విప్పి - బయట కప్పి

మర్డర్, జూలీ ఫేం హీరోయిన్ నేహాధూపియా గ్లామర్‌కు పర్యాయపదం. ఎంతో మంది అమ్మాయిలకు ఆమె రోల్ మాడల్. ఆమె స్టయిల్ గూర్చి చెబుతూ నేను ధరించే దుస్తుల పట్ల చాలా జాగ్రత్తగా వుంటాను. ఏవైనా ఫంక్షన్లు, పార్టీలు వుంటేనే ప్రత్యేకంగా తయారవుతా, లేదంటే ప్లెయిన్, క్యాజువల్‌గా వుండటమే నాకు బాగుంటుందనిపిస్తుంది. నాకు నచ్చిన రంగు తెలుపు. నేనెక్కువ సాఫ్ట్ కలర్స్ దుస్తులే ధరిస్తాను. వివిధ రకాల బెల్టులంటే నాకిష్టం. అదే విధంగా సన్ గ్లాసెస్ కూడా అందాన్ని రెట్టింపు చేస్తాయి. క్లినిక్ హ్యాపీ పెర్‌ఫ్యూమ్‌ను ఎక్కువగా వాడుతాను. కొంత మంది మేకప్ కోసం చాలా సమయాన్ని వృధా చేస్తారు.

## డ్రెస్ కోడ్‌పై నేహా నీతి

నావరకైతే కేవలం ఆరు నిమిషాల్లో రెడీ అయిపోతాను. పార్టీలు, డిస్కో థెక్‌లకు ఫ్లాట్ షూస్, సౌకర్యంగా వుండే దుస్తులు ధరించి వెళ్తాను. షార్ట్ టాప్స్, మినిస్కర్ట్ వంటివి వేయను. ఎందుకంటే అక్కడ డ్యాన్స్ చేసేటప్పుడు దృష్టంతా వాటిపైనే వుంటుంది. అందుకే కంఫర్ట్‌గా వుండే దుస్తులే అందరూ ధరించమంటుంది నేహా.

## నిర్మాతను ఆర్పిన సమీరారెడ్డి

నరసింహుడు చిత్ర నిర్మాత చెంగల వెంకట్రావు ఆత్మహత్యకు సవాలక్ష కార

తరువ 11వ పేజీలో

# బిర్యానీ భామ టాబూ

చిత్ర పరిశ్రమలో ప్రవేశించి 12 ఏళ్లయినా ఏ మాత్రం వన్నె తగ్గని అందం హీరోయిన్ టాబుది. చాలా మందికి టాబు స్వస్థలం హైదరాబాద్ అని తెలియదు. హైద్రాబాదీయులు ఇష్టపడే వంటకం

## పరిమితి లేదు

బిర్యానీ. టాబు కూడా బిర్యాని అంటే చెవి కోసుకొంటుంది. ఈ విషయమై వివరిస్తూ ముంబాయిలో నేను తినే ఫుడ్ వేరు. అక్కడ ఏ స్టార్ హొటల్‌లోని బిర్యాని నాకు నచ్చదు. హైదరాబాద్‌లో వుంటే ప్రతి రోజు బిర్యానీని తింటాను. నేను బాడీ స్లిమ్‌గా వుంచుకోను చాలా జాగ్రత్తలు తీసుకొంటాను. అయితే హైదరాబాద్‌లో ఎక్కువ రోజులు షూటింగ్ వుంటే మాత్రం చాలా ఇబ్బందే. ఈ మధ్య అందరివాడు షూటింగ్‌కు ఎక్కువ రోజులు హైదరాబాద్‌లో వుండాల్సి వచ్చింది. దీంతో బరువు పెరిగి పోయాను. బిర్యానీ వుంటే నోరు కట్టేసుకోలేనని నిర్మొహమాటంగా చెప్పింది.

## తండ్రి కాబోతున్న మహేష్‌బాబు

తెలుగు సినీ పరిశ్రమలో పాల

తరువ 11వ పేజీలో

# లయ భోజన హోటల్

రెండుసార్లు రాష్ట్ర ప్రభుత్వం చేత ఉత్తమనటిగా నంది అవార్డులు అందుకొన్న లయ మంచి నటి అయినా బాలీవుడ్ భామల పోటీ తట్టుకొని ఎదురీద లేకపోయింది. అప్పటికీ కాస్తంత గ్లామర్‌గా

## విజయవాడలో

కనిపించడానికి ప్రయత్నించింది. అయినా ఎందుకో మంచి అవకాశాలు రావడం లేదు. ఈ పరిస్థితుల్లో కేవలం సినిమాల కోసమే ఎదురు చూస్తూ కూర్చోకుండా హోటల్ బిజినెస్‌లో దిగడానికి ఉద్యుక్తురాలైంది. ఒక కార్పొరేషన్ బ్యాంకు లోన్ ఇవ్వడానికి ముందుకు రావడంతో విజయవాడలో హోటల్ నిర్మాణం ప్రారంభించింది. ముందుగా ఒక్క వెజిటేరియన్ హోటల్ మాత్రమే పెట్టాలనుకుందట. కాని నెగ్గుక రాలేవని సలహా యివ్వడంతో నాన్ వెజ్ హోటల్‌కు శ్రీకారం చుట్టింది.

## ముద్దు పెట్టాలంటే సువాసన రావాలి

తెర మీద ముద్దులకు నెమలికళ్ల హీరోయిన్ సెలీనా జైట్లీకి అభ్యంతరమే లేదు. కాని దీనికి కొన్ని షరతులు పెడుతోంది. కెమెరా ముందు నన్ను ముద్దు

తరువ 11వ పేజీలో


స్వాగత సుమాంజలి!!



తేజ న్యూస్ వీక్లీ

జమీన్‌రైతు సంపాదకుడు డోలేంద్రప్రసాద్ సారథ్యంలో

నూతనంగా వెలువడుతున్న 'తేజ' న్యూస్ వీక్లికి

స్వాగతం! సుస్వాగతం!!

సూపర్‌వైజర్స్ :

జి.జైన్ కుమారి

ఎల్.వి.క్రిష్ణమ్మ

ఎం.అన్నపూర్ణమ్మ

ఎం.పద్మావతి

సిహెచ్.ప్రిస్కిల్లా

ఎన్.అన్నమ్మ



టి.సరోజ, సీనియర్ అసిస్టెంట్

మరియు

అంగన్ వాడీ టీచర్స్



ఎ.శారదాకుమారి

సి.డి.పి.ఓ. బుచ్చిరెడ్డిపాలెం





శ్రీ డోలేంద్ర ప్రసాద్

ఎడిటర్ జమీన్‌రైతు & తేజ వార పత్రికలు

నిజాన్ని నిర్భీతిగా చెప్పే ధైర్యశాలి డోలేంద్ర!

జమీన్‌రైతులో మీరు వ్రాసే సణుగుడుకి తిరుగులేదు. నెల్లూరు మాండలికంలో మీరు వ్రాసే వార్తలు

మళ్లీ మళ్లీ చదవాలనిపిస్తాయి. పాఠకుల హృదయాలను హత్తుక పోతాయి.

అవినీతిపై పాశుపతాస్త్రంగా మీరు ప్రారంభిస్తున్న సరికొత్త వార పత్రిక 'తేజ'తో

రాష్ట్ర వ్యాప్తంగా మరెంతో మంది అభిమానులను మీరు సంపాదించుకోవడం ఖాయం.



శుభాకాంక్షలతో...

మీ అభిమాని

వేమిరెడ్డి హంసకుమార్‌రెడ్డి

మాజీ జడ్పీటిసి, నరసింహపురం



Registered : RN 1156 / 57
12 ZAMINRYOT WEEKLY - NELLORE No. PMG / VJ / 9 - 8 / 03 8.7.2005

## నీరో చక్రవర్తి

మొదటి పేజీ తరువాయి

భూమి పంచుతామని ముఖ్యమంత్రి చేసిన హామీని కూడా నిరోధిస్తామని బెదరిస్తున్నారు వారు.

రాష్ట్రంలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల మధ్య అంతర్యుద్ధం లోలోపల రగులుకుంటున్నది. ఏరోజైనా అది పెద్ద అగ్నిపర్వతం వలె బ్రద్దలయ్యే ప్రమాద సూచనలు కన్పిస్తున్నాయి. అదే జరిగితే రాష్ట్రంలో పరిపాలన కుప్పకూలి పోతుంది.

ఈ సమస్యలన్నిటి కంటే తీవ్రమైనది, ప్రభుత్వ ప్రతిష్టను పరీక్షకు పెట్టిన టిఆర్ఎస్ మంత్రుల రాజీనామా. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం నుంచి ఒకేసారి ఐదుగురు మంత్రులు రాజీనామా చేశారు. ఢిల్లీలో దానిపై జాతీయ స్థాయి వివాదం చెలరేగింది. సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్‌సింగ్ వంటి అగ్రనేతలు రంగంలో దిగవలసిన పరిస్థితి ఏర్పడింది. కెసిఆర్‌ను కష్టపెడితే యుపిఏ ప్రభుత్వం చిక్కుల్లో పడుతుంది అన్నది వారి ఆందోళన. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్‌సింగ్ మొత్తం వ్యవహారాన్ని తన భుజాల మీద మోస్తున్నాడిప్పుడు. పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు కూడా అమెరికాకు వెళ్లి వుండడంతో, టిఆర్ఎస్ సంక్షోభాన్ని పార్టీ పరంగా ఎదుర్కొనేవారు కూడా ఎవరూ లేరు. హైకోర్టు జోక్యంతో ఆర్టీసి సమ్మె, జూనియర్ డాక్టర్ల సమ్మె పరిష్కారం అయ్యాయి కాబట్టి సరిపోయింది కానీ; లేకుంటే రాష్ట్రంలో ఎంతటి అల్లరి చెలరేగి వుండేది? దానికి బాధ్యత ఎవరిది?

పాలనా పరంగా, రాజకీయంగా ఇన్ని సమస్యలు, సంక్షోభాలు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్న సమయంలో రాజశేఖరరెడ్డి గారు విదేశీ పర్యటనలకు వెళ్లడం ఎంత వరకు సమంజసం? ఈ ప్రశ్న ప్రజలు, ప్రతిపక్షాలు అడగకముందే తనకు తానుగా వేసుకుని వుంటే, ముఖ్యమంత్రి విమానం ఎక్కి వుండేవాడు కాదు; ఎక్కలేడు కూడా. కానీ ఏమీ పట్టనట్లు వెళ్లిపోయారాయన. ఇది ఎంతమాత్రం సమర్థనీయం కాదు. రాజశేఖరరెడ్డిగారిలో ఎందువల్లనో ఒక విధమైన నిర్లిప్తత గోచరిస్తున్నది ఇటీవల. తన జీవితాశయం తీరింది చాలు అన్న రిలాక్స్‌డ్ ధోరణో; లేక, రాజకీయంగా స్థిరపడి పోయిన తనను ఎవరూ ఏమీ చేయరు అన్న ధైర్యమో తెలియదు కానీ, ఆయన దేనినీ సీరియస్‌గా పట్టించుకోని పరిస్థితికి వచ్చేసినట్లున్నాడు. ఆయన రాజకీయంగా కదిలించలేని స్థితిలో వున్న మాట మాత్రం వాస్తవం. ఢిల్లీలో సోనియా గాంధీ దగ్గర ఇప్పటి వరకు రాజశేఖరరెడ్డి గారికి మంచి మార్కులే పడి వున్నాయి. దానితో ఢిల్లీ సమస్య లేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు అసమ్మతి పోటిడీ లేదు. మంత్రి పదవులు రాని వారు, వస్తాయన్న ఆశలేని వారు కూడా నోరు మెదపడం లేదు. సీనియర్ నేతలు సైతం చేవ చచ్చినవారి వలె వుండి పోతున్నారు. దానితో ముఖ్య మంత్రికి ఎదురే లేదు.

ఈ అనుకూలతను ఆసరాగా తీసుకునే ఆయన అంత ధీమాగా వున్నట్లు కన్పిస్తున్నారు. ధీమాగా వుంటే ఎవరికీ ఇబ్బంది లేదు. ఆ ధీమాతో పరిపాలనను నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రజలకు అన్యాయం చేసినట్లు అవుతుంది. ఈ సూక్ష్మాన్ని గ్రహించినట్లు లేదు ముఖ్యమంత్రి. ప్రజలు ఇబ్బందులలో వున్నప్పుడు పాలకులు ఊరు వదిలి వెళ్లడం అన్నది మంచి సాంప్రదాయం కాదు. ఎంత ఆధునిక సమాచార సాధనాలు అందుబాటులో వున్నప్పటికీ మనిషి స్వయంగా వుండి పరిస్థితిని చక్కదిద్దడంతో అవి సరి పోలవు. రాజశేఖరరెడ్డి గారు భవిష్యత్తులో మళ్లీ ఎప్పుడూ ఇటువంటి పొరపాటు చేయరనే ఆశిద్దాము.

## ఉత్తర క్రియలు



శ్రీమతి వాశిలి యశోదమ్మ
(స్వర్గీయ వాశిలి సుందరబాలయ్య గారి సతీమణి)
మరణం : 23-6-2005

**ఉత్తరక్రియలు**

తేది 13-7-2005 బుధవారం వాశిలి గ్రామములోని మా స్వగృహము నందు జరుగును. కావున తెల్పడమైనది.

... కుటుంబ సభ్యులు

## ...ఉత్తరక్రియలు



శ్రీ॥శే॥ డా॥ నాగారెడ్డి చంద్రశేఖరరెడ్డి గారు

### డా॥ నాగారెడ్డి చంద్రశేఖరరెడ్డి గారు

తేది 21.06.2005 మంగళవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్ధిస్తూ...

అశ్రునయనాలతో...

**కుటుంబ సభ్యులు**

| | | |
|---|---|---|
| పెద్ద కర్మ: | తేది 11-07-2005 సోమవారం | నెం: 128 (Old), 6 (New) , 17వ వీధి, 'C' బ్లాక్, అన్నానగర్ (ఈస్ట్), చెన్నై - 102 లోని మా గృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది. |

## ఉత్తరక్రియలు



శ్రీమతి తుంగా వనమ్మ

మరణం : 29-06-05

మా ఉన్నతిని అహర్నిశలు కోరుకునే
మంచి మనిషి, అందరి అభిమానాన్ని చూరగొన్న
అమృతమూర్తి మా యింటి దైవం

### శ్రీమతి తుంగా వనమ్మ గారు

తేది 29-06-05 బుధవారం నాడు స్వర్గస్తులైనారు.
ఆమె ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్ధిస్తూ...

**ఉత్తరక్రియలు**

తేది 09-07-05 శనివారం, నెల్లూరు, నవాబుపేటలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

అల్లుడు : లేబూరు వీరారెడ్డి
మనుమలు : లేబూరు కృష్ణమోహన్ రెడ్డి
లేబూరు శ్రీధర్‌రెడ్డి

| కుమారులు | : | కోడళ్లు |
|---|---|---|
| తుంగా రాజగోపాల్‌రెడ్డి | - | ఇందిరమ్మ |
| తుంగా భాస్కర్‌రెడ్డి | - | కోటేశ్వరమ్మ |
| తుంగా రఘురామిరెడ్డి | - | సుధారాణి |
| తుంగా దయాకర్‌రెడ్డి | - | గిరిజమ్మ |

మనుమలు
తుంగా నిరంజన్ రెడ్డి
తుంగా మురళీధర్ రెడ్డి
తుంగా ఇందూధర్ రెడ్డి
తుంగా గిరిధర్ రెడ్డి
తుంగా హరి రెడ్డి
తుంగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి